# ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 12-2 1967


## ప్రాయశ్చిత్తం

కథానిక

హిమవంతబాబుకు ఆ మునిలాయనంటే వినయవిధేయతలే కాక ప్రేమాభిమానాలుకూడాఎక్కువకొనసాగాయి, ఒకరిగొడవ మరొకరికి పట్టని యీవాగరిక ప్రపంచంలో. తానువేళకు తింటున్నాడో లేదో. ఆరోగ్యంబాగా వున్నదో, లేదోయిలాంటి యోగక్షేమాలను ఆయనకాలట్టి కనుక్కుంటున్నాడు కానీ. లేకపోతే యింకోరి కేంపని? మనుషుల్లోకూడా మంచివాళ్ళుంటారని ఆయన్ను చూసి ఆయనతో పరిచయం ఏర్పరుచుకున్న తరువాతే తెలుసుకున్నాడు హిమవంతబాబు. అంతా ఒక గదిలో నలభై రూపాయలు అద్దెవుచ్చుకుంటున్న యీరోజులలో. యీయన "ఒంటరివాడ్ని....వాకుమాత్రం ఏంతో వుంది? పూరికెవుండువాయనా....వాకూ కాలక్షేపంగా వుంటుంది" అన్నపుడు, యీయన కొంపదీసి భగవంతుడు కాదు కదా అనిపించింది. హిమవంతబాబుకు. పూరికే వుండటం యిష్టంలేక తనేనెలలో యిరవై రూపాయలు ముట్టచెపుతున్నాడు చలపతిరావుగారికి అతి బలవంతమీదే అమునిలాయన పుచ్చుకుంటున్నాడు. హిమవంతబాబుకు చలపతిరావుగారింట్లో చేరిందగ్గర్నించీ ఎంతోఆనందంగా కాలక్షేపం జరుగుతున్నది. తనుచేరకముందు, యీాలంకంత కొంపలో విక్కువిక్కుమంటూవోక్కడూ ఎలావుండేవాడో అనిపిస్తుండేది హిమవంతబాబుకు చాలాసార్లు. ఎప్పుడూఏవో పుస్తకాలు చదువుతూ, ఏవోఆలోచనల అంబరంలో విహారయాత్ర సలిపే చలపతిరావుగారి మనస్తత్వం తనకు పూర్తిగా అర్థంకావటంలేదు అని అనుకున్నాడు కూడా ఒకటిరెండుసార్లు. రోజులు గడుస్తున్నాయి. చలపతిరావుగారు ఎంతో ఆప్యాయతతో రోజూ హిమవంతబాబు మంచిచెడ్డలు విచారిస్తుండేవారు. దినచరి కార్యక్రమంలో అదిప్రధానం చలపతిరావుగారికి అనీలేని అదివారాలలో హిమవంతబాబుకు తలేకాలక్షేపం చలపతిరావుగారితో. పిల్లలతో పిల్లాడుగా, పెద్దలతో పెద్దగా సంచరిస్తుండే చలపతిరావుగారంటే హిమవంతబాబుకు ఒకప్రత్యేకమైన గౌరవం ఏర్పడింది. ఒకరోజు హిమవంతబాబు అలస్యంగా వచ్చాడు.

"ఏమోయ్! యింతఆలస్యమైంది? ఆడపిల్లల వెంటపడి బస్సుస్టాపులుపట్టుకు వేళ్ళాడుతున్నావా?" అంటూకసుక్కున నవ్వారు చలపతిరావుగారు. శాతగారి సరసానికి హిమవంతబాబు కూడా నవ్వాడు.

"అదికాదు బాబూ! యిలా అలస్యంగా నిద్రపోతే ఆరోగ్యంచెడిపోదూ. పైముకు నిద్ర, ఆహారముఖ్యం. నేను చూడు యిప్పటికీ యిలావిడరాయిలా వున్నానంటే బ్రహ్మచర్యం తప్పనిఅలవాట్లే కారణం." అంటుంటే ఆయనకళ్ళలో గర్వం వేదిక చేసుకున్నది.

ఇంకో రాడు చలపతిరావుగారు అన్నారు"చూడుహిమవన్ నీవుఎప్పుడూ గుడికివెళ్ళినట్లు గాని. భగవంతుని ధ్యానం చేసినట్లుగాని అగుపించవు.... దేముడంటే నీకునమ్మకం లేదా?" "లేకేంవుంది....కానీదేముడుఒక్కగుడిలో మాత్రమే వుంటాడని మాత్రం విశ్వసించలేను. మనసా వాచా. కర్మణా పవిత్రంగా మానవు లున్నపుడు, మనధ్యానంతో నిమిత్తంలేకుండానే భగవంతుడు మనల్ని అంటి పెట్టుకొని వుంటాడు....అఫ్ కోర్స్ .... అది నా నమ్మకం అనుకోండి"

"చిన్నవాడివయినా చాలా చక్కగా శెప్పావ్ హిమవంత్. భగవంతుడు పవిత్రమూర్తి. అందుకే ఎక్కడ పవిత్రత వుంటుందో అక్కడే ఆయన సంచరిస్తుంటాడు. కానీ యీ కవటలోకంలో, పవిత్రతమృగ్యమై పోయికయీామానిన్యప్రపంచంలో భగవంతుడికి తోచుతున్న దంటావా? పవిత్రస్థలాలుగా పేరుపడ్డ చోటలోనే అనీతి పీటలు వేసుకొనికూర్చున్నప్పుడుయింకా దేవుడికి తోచెక్కడిదిబాబూ?" చలపతిరావుగారు యీ మాటలంటున్నపుడు ఏదో పూర్తిగా వ్యక్తంకాని బాధ ఆయన వదనంలో గోచరించింది హిమవంతబాబుకు.... బహుశాఏదో జ్ఞాపకం వచ్చి వుంటుంది....ఆసంగతి ఏమిటో తెలుసుకోవాలనే ఆకాంక్షమనస్సులోకుమ్మరిపురుగై తొలిచివేస్తుంటే అడగకుండా వుండలేక పోయాడు హిమవంతబాబు అందుకే అన్నాడు....

"తాతగారూ! మీమనస్సుదో ఏదో బాధపోటుచేసుకొని మీకు అందోళనకలిగిస్తున్నది.... అదిసమిటో నేనుతెలుసుకోవచ్చా?"

"ఎందుకువాయనా?....అదిఒక పాపం పవిత్రస్థలంలో జరిగిన మహాపాపం.. నిష్కృతిలేని మహాఘోరం....అమాయకతను ఒలిగొన్న ఒక క్రూరక్షుద్రత్వం....అనిపాదవంతుటనను నీలాంటి పవిత్రహృదయులు విడకూడదు నాయనా?"

"అలాకాదు....దయచేసి అదేదో నాకుచెప్పరూ....ఆ సంగతి విందేచేకాని నామనస్సు వూరడిల్లదు. నాకుతూహలాన్ని చంపకండి...."

"అయితే చెప్పాను....ముందు. నిన్న మీఅమ్మ తెచ్చిఇచ్చిన మినపసున్నుండలు తిను—తియ్యగా అవితింటుంటే యీ చెడుగాధను వినగల్గుతావు" మందహాసంచేశారు. చలపతిరావుగారు.

"ఓ....అయితే....నిన్న మా అమ్మగారు రావటం నాకు మినపసున్నుండలు యివ్వటం చూశారన్నమాట మేడమీదనుంచి....అయినా ఆసంగతి మీతోచెప్పామనుకుంటూనే మర్చిపోయాను ఉమించండి—ఆ....మీరూ కాస్తతినండి" అంటూ హిమవంతబాబు మినపసున్నిని రెండుప్లేట్లలో నిర్దంచేశాడు.

చలపతిరావుగారు కాస్తతినిచప్పుంచే హిమవంతబాబు వింటూ తింటున్నాడు

* * * *

హైదరాబాదునుండీస్నులో విజయవాడ వెళ్ళేమార్గంలో నార్కెట్ పల్లికి వాయవ్యంగా నలభై మైళ్ళ దూరంలో చుట్టూ నల్లటి కొండలతో ఒకఅడవి వుంది

### కె.ఎస్.కె. వెంకటేశ్వర్లు

ఆ అడవిలో ఆనందాశ్రమమని పవిత్రతకు ప్రతినిధిగా ఒక ఆశ్రమంవుండేది. ఆనందాశ్రమం యెప్పుడూ కలకలలాడుతు వుండేది చక్కనితోటరకరకాలచెట్లు, సుందర ప్రకృతి. కొండలమధ్యనున్న ఆ ఆశ్రమ సౌందర్యం వర్ణనాతీతం. అందులోఎంతో మందిసాధువులున్నారు....అంతాతలోచెట్టుక్రింద కూర్చుని. ధ్యానముద్రలో వుండేవారు. రకరకాల పూలచెట్లపైనుండి వన్నగా వీస్తున్న గాలి మోసుకువచ్చే సుగంధపు సంపద ఎంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించేది. అడా మగా ఎంతో అన్యోన్యతతో భగవత్సేవలో మునిగివుండేవారు ఉదయం ఏడుగంటలకు అంతా. మధ్యనున్న పొగడచెట్టు నీడలోగల పర్ణశాలలో కలస్వామీజీ వద్దకు చేరేవారు. స్వామీజీ జపముగించిఆరోజుభగవంతునికి నివేదన చేసిన ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టేవారు. జీవితంలో ఎన్నో ఆపేదనలకు చికాకులకులోనై దారితెన్నూ తెలియక ప్రపంచ బాటకరంగ స్థలంలో కొట్టుమిట్టాడుతూఅయోమయావస్థలో అనేక సంవత్సరాలు గడిపి గమ్యంకోసం ఆశ్రమంచేరి ఆనందంపొందిన వారనేకం

ఆనందాశ్రమంలో ఆశ్రమవాసు లందరికీ స్వామీజీ అంటే నిపరీతమైన భక్తి, ప్రపత్తి

సాధారణ ప్రపంచంలోని సర్వసాధారణమైన అమాయ, క్రోధము. స్వార్థము ద్వేషము మృగ్యం యీ ఆశ్రమంలో అనుకునేవారంకా....! కానీ అక్కడేఅవినీతి రహస్యంగా చోటుచేసుకున్నదని. స్వార్థం రాజ్యంచేస్తున్నదనీ కామం విశ్వరూప సందర్శనాన్ని ప్రదర్శిస్తున్నదని అందరికి తెలుసు? అశక్తులకు బలిలయిన సీతకు బలిచెసిన స్వామీజీ మాత్రం తెలుసు. చిన్నప్పుడె వైధవ్యాన్ని పొందిన సీత. దిక్కు లేక అండకోసం ఆశ్రమ చేరింది తన దౌర్భాగ్యాన్ని అంతంచేసి మహాభాగ్యాన్ని కలుగజేసేందుకు భగవంతుడు చూపిన ఆశ్రయమే ఆశ్రమమనుకున్నదిసీత. సీతఅందాలరాణి. విశాల నేత్రాలు. అందమైన కనులొమ్మలు, పాలరాతిబుగ్గలు. సమగ్రంగా పెరిగిన అవయవసంపద సీతలోని ప్రత్యేకతలు. అలాంటిసీత. దిక్కు లేనిదై, ప్రపంచంలో వంటరిగానిలువలేక. శీలాన్ని కాపాడుకోవడానికి అనువైనచోటుగా ఆశ్రమాన్ని భావించి అందులోచేరింది. లోకంలో తన అందానికున్నస్థానం సీతకు తెలుసు అంతాతనఅందాన్ని అనుభవిద్దామని ఆశపడేవారేతప్ప, ఆదరించి వివాహం చేసుకుని ఆమెకొక నవ్యజీవితాన్ని ప్రసాదిద్దామనుకునేవారెవరూ ఆమెకుగోచరించలేదు. బెల్లంపై ముసురుకునే యీ గల్లా, తనఅందం కోసంతహతహలాడుతున్నయీానాగరకప్రపంచపు పొరలఖారినుండి తనకు కాపాడుకొనటానికే ఆశ్రమం చేరిందిసీత. కానీ ఆడదానికీ. అందులో వితంతువుకు అందం ఎంతశత్రువుగా పరిణమిస్తుందో సీతకు ఆశ్రమంలోనే బాగా తెలిసింది. స్వామీజీ మొదట్లో ఎంతో ఆపేక్షతో చూచేవాడు. అలా అలా ఆమెఅందం స్వామీజీహృదంలో కొత్త మార్పుతెచ్చింది. ఒకబలహీన క్షణాన ఆస్వామీజీ అనబడే ఆశామాంధుడు, ప్రసాదంకోసం వర్ణశాలలోనికి వచ్చిన ఆ అబలశీలాన్ని బలవంతంగా అపహరించేశాడు. ఆఅమాయకురాలు ఆశ్చర్యాన్ని ఎలాఎదిరించగలదు? ఆనీచుడి బాహువుల్లోంచి ఎలాబైట పడగలదు. దౌష్ట్యం అందలమెక్కిన ఆ వాతావరణంలో ఆమె కానైపోయింది. జీవచ్ఛవం అయిపోయిందిసీత. అంతేఆఅబలసర్వస్వం స్వామీజీదోచుకున్నాడు. దేన్ని కాపాడుకుందామనిఆశ్రమంలోచేరిందో దాన్నే పోగొట్టుకున్నదిసీత, జరిగిన సంఘటనకు. ఆమెకడుపులో ప్రకృతి ప్రసాదించే "ప్రసాదం" పేరుకు పోతున్నది. ఈవార్త ఆశ్రమమంతా పాక్కిపోయింది. అంతాఅసలు సంగతిని తెలుసుకుని స్వామీజీని ఎలాసత్కరించాలో అలాసత్కరించి వెళ్ళిపోయారు స్వామీజీ ఎవరికంటాపడకుండా ప్రాణాలను దక్కించుకోవటానికి పారిపోయాడు .... పాపం ఆపరిస్థితుల్లో సీతఏంచేస్తుంది? సీతే కాదు ఎవరుమాత్రం ఏంచేయగలరు?

అలా కాలగర్భంలో తొమ్మిదినెలలు గడచిపోయాయి. ఒకనాడు సీత ఒక శిశువుని ప్రసవించింది. ఆ దిక్కు ఆత్మధైర్యాన్ని కూడకట్టుకుని ఎలాంటి పరిస్థితినైనా తట్టుకుందామనే దృఢసంకల్పాన్ని అలవరచుకున్నవాడు ఆమెకు ఇకతిరుగులేదు. అందుకోసమే ప్రయత్నించిందిసీత. పిల్లవాడిని పెంచి, పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించింది. తనజీవితాన్ని బండలుచేసిన ఆస్వామీజీ అప్పుడప్పుడు ఆమెదగ్గరకు వస్తుండేవాడు. కానిఆమె అతడిని వెళ్ళిపొమ్మనేది. పిల్లవాడు పెద్దవాడైనవాడు. యిప్పుడు తండ్రిగా నిన్నుపరిచయంచేసి వాడిమనస్సులో అగ్నిగోళాలను రేకెత్తించలేను. వాడిమనస్సునయినా శాంతిగా వుండనివ్వమని ప్రతిమాలి పంపివేసేది. మొదట్లో సే ఫారిపోకుండా ఆమెను అదరించివుంటే బాగుండేదికదా అని స్వామీజీ అనుకునేవాడు. అవును సీత మాత్రంఏంచెయ్యగలదు. తండ్రి మరణించాడని కొడుకుతో చిన్నప్పటినుంచి చెప్పియిప్పుడు యీస్వామీజీకి ఆస్థానంమళ్ళీ ఎలాకల్పించగలదు?

పవిత్రంగా బతకాలనుకున్నసీతను అధోగతి పాలుచేసిన ఆతుద్రుడ్ని ఏంచెయ్యాలి. హిమవంతబాబూ! నీవే చెప్పు" అన్నారు చలపతిరావు.

హిమవంతబాబు మాట్లాడలేదు.

కానేవు నిశ్శబ్దం వారిద్దరిమధ్య రాజ్యంచేసింది

నిశ్శబ్దాన్ని చీలుస్తూ హిమవంతబాబు అడిగాడు "అయితే తాతగారూ! ఆమెయింకా బ్రతికేవుందా? బహుశా ఆమెమీకు కూతురు అయివుండవచ్చు అందుకేపాపం ఆమెను తలచుకునియింత బాధపడిపోతున్నారు"

"బాధపడటానికి కూతురే కానక్కర్లేదుబాబూ! ఒకఅబలకు జరిగిన అన్యాయాన్ని నీముందుంచాను అంతే" అన్నారు. చలపతిరావుగారు బాధగా

"ఇంకా ఆమె బ్రతికుందా తాతగారూ"

"వుందిబాయనా"

"అయితే ఆస్వామీజీకూడా బ్రతికేవున్నాడా!"

"వున్నాడు బాయనా"

అయితేమనం చెయ్యవలసిన పనిఒకటుంది" అయిందేదో అయిపోయింది ఆమెకుమారునితో జరిగినసంగతి చెప్పి స్వామీజీనివారితో కలిసి తేమంచిది.

జరిగినదానికి ఆక్రూరవాడు క్షమిం

(మిగతా 4వ పేజీలో)

## వక్రించిన అదృష్టం

కథానిక

ఇంకా అమ్మాయి నిద్దురలేవలేదు కలగంటున్నది. ఒకపచ్చని రైల్వే యింజను వచ్చింది. అందులో కూర్చుని తోటంతా తిరుగుతున్నది. మల్లెచెట్టు దగ్గర ఆగింది. కిటికీగుండా కొన్ని పూలు కోసింది. తిగెలుగా ప్రాకిన చెట్టుదగ్గరకు వెళ్ళింది. దాన్నిండా ఎర్రనిపూలున్నాయి. వాటిని కోసుకొన్నది జూదగ్గరకు వెళ్ళింది. అక్కడ కోతులున్నాయి. అవికూడా యింజనులో ఎక్కి తిరిగాలనుకొన్నాయి. కాని అందులో చోటులేదు. ఆ యింజనులో ఒక బొమ్మ. అమ్మాయి మాత్రమే ఉన్నారు. యింకెవ్వరికీ చోటులేదు. ఆ బొమ్మకు అలంకారం చేసింది. జాకెట్టు తొడిగింది. పూలుపెట్టింది. అందంగా తయారుచేసింది యింజనులో చాకొలెట్లు పడేసివున్నాయి. అని తినికుందామని ప్రయిత్నిస్తున్నది. "కుట్టీ, కుట్టీ! నిద్దురలే. ఎనిమిది గంటలు దాటింది. వాళ్ళు వస్తారు." అంటూ తల్లికేకపెట్టింది కుట్టికి మెలుకువ వొచ్చింది. "అమ్మా! నా నిద్దుర కాస్తా పాడుచేశావే. మంచి కలలో వున్నాను. ఎంత చక్కని యింజను అనుకున్నావు. బొమ్మయింటికి పోతున్నది." అన్నది కుట్టి.

"యిప్పుడొస్తారమ్మా వాళ్ళు—నీవు సిద్ధంగా వుండాలి. నీ డ్యాన్సు వాళ్ళకు నచ్చితే బోలెడంత డబ్బు యిస్తారు. యింజనులు, బొమ్మలు ఎన్నైనా కొనొచ్చు. తొందరగా తయారు కావాలి." అంది తల్లి.

"నిజంగానా అమ్మా?"

నిజం చెబుతున్నాను. తొందరగా లే. రెడీగా వుండాలి. ఎంత డబ్బు కావాలంటే అంత డబ్బు యిస్తారు."

"అయితే మరి అడబ్బింకా నీవు దీసికుంటావు మరి నాకేమి వుంటుంది. బొమ్మలు ఎట్లా కొంటాను."

"నిన్న బడిలో డ్యాన్సుచేసినట్లుగా పాట పాడినట్లుగా చేస్తే. ఆ డబ్బింతా నీకే యిస్తాను. తప్పకుండా యిస్తాను తెలిసిందా."

కుట్టి బడిలో డ్యాన్సు చేయటం. పాట పాడటం ఇద్దరు సినిమా వాళ్ళు చూచారు. ఆ అమ్మాయి పాట. ఆట వాళ్ళను బాగా ఆకర్షించింది. కుట్టిని చూద్దామని వాళ్ళు వస్తున్నారు. ఈ సంఘటన నిజంగా ఆ సంసారానికి ఒక అదృష్టం వంటిది. కుట్టి తండ్రి ఒకసాధారణ బడిపంతులు. నెలకు యాభైరూపాయల జీతం. ఆ జీతంలో కుట్టి చదువుకు కొంత ఖర్చుపెట్టాలి. చెల్లెలి పెండ్లికి ఋణంచేసిన దానికి వాయిదా చెల్లించాలి. మిగతా డబ్బుతో సంసారం గడపాలి. రెండు సంవత్సరాలనుంచీ ఆ సంసారం యిట్టి భారాలతో పతమతమగుచున్నది. దారితెన్నూ గానక బాధ ఆగలాటులపడుచున్నారు. కష్టపడు తలపనితలంపుగా అదృష్టం కలిసిరాలేదు కన్నది అప్పు తీరుతుంది జాకట్టుపెట్టిన సొమ్ములు తెచ్చుకోవొచ్చు.నలుగురిలో కుట్టితల్లి తలెత్తుకుతిరుగొచ్చి వారి ఆలోచనలు యీ రీతిలో సాగుతున్నాయి. "ఎంత అడుగుతారండీ" అంది భార్య "పైసా తగ్గకుండా పదినేల రూపాయలన్నాడు" కర్త.

తొమ్మిది గంటలకల్లా ఆ సినిమా వాళ్ళిద్దరు వచ్చారు. అందులో ఒకరు వయస్సు మళ్ళినవారు. రెండోవారు యువకులు టిప్‌టాప్‌గా సూటువేసికొని హుందాగా దర్జాగా వున్నాడు. వాళ్ళు రాగానే కుట్టి తండ్రి సాదరంగా ఆహ్వానించి అతుకులబొంతగా ఉన్న కుర్చీలనుచూపించాడు. కొద్ది నిమిషాలపాటు పిచ్చాపాటి మాటాడుకున్నారు. గడియారం చూచుకొని "టైం అవుతున్నది. అమ్మాయిని పిలిపిస్తారా?" అన్నాడు సినిమా యువకుడు

కుట్టి చక్కగా డ్రెస్సువేసికొని హాల్లోకి వచ్చింది. జడ బాగా బిగించి పూలు పెట్టుకొన్నది. నీలుగు గౌను, పచ్చని జాకెట్టు ధరించింది ముఖాన కుంకుమ బొట్టుపెట్టుకుంది. అందంగా వున్నది.

"సినిమాలంటే యిష్టమేనా?"అని ప్రశ్నించాడు వయస్సు మళ్ళిన సినిమా పెద్దమనిషి

"లేదండి"అంటూ కుట్టి తండ్రి దగ్గర నిలబడ్డది.

"ఎందుకని?"

మూలం:

ఆర్. కె. నారాయణ్

అనుకరణ:

ఎస్. ఎస్. రావు

"సినిమాలు నిల్లగా వుటాయి." అన్నది కుట్టి.

"కుట్టి పాపకాళాలను శేష్టలను నీతంగా పరిశీలిస్తున్నాడు సినిమా యువకుడు. "డ్రెసుతీసివేసి. అలంకరణ లేకుండా. మామూలుగా రమ్మనండి." అన్నాడు.

కుట్టి లోపలికి వెళ్ళి మామూలుగా వచ్చింది. అన్నాడు తండ్రి.

"పూలు ఎట్లా వాన్నా. పూలు బాగున్నాయి" అన్నది కుట్టి.

"లేకుండా మామూలుగా రా అమ్మా" అన్నాడు తండ్రి.

"అమ్మాయికి యిష్టం లేకపోతే వద్దులేండి తర్వాత చూద్దాం"అన్నాడు సినిమా యువకుడు

నిన్న బడిలో పాట పాడినట్లుగా ఒక చిన్న పాట పాడు" అన్నాడు సినిమా యువకుడు

"జ్ఞాపకం లేదండి" అన్నది కుట్టి.

"పాట పాడితే ఈ చాకొలెట్ల పొట్లం యిస్తాను." అన్నాడు కుట్టి తండ్రివైపు చూచింది.

"పాడమన్నారు తల్లితండ్రులు. కృష్ణభగవానుని గురించి కుట్టి పాట ప్రారంభించింది.

ఎంతో శ్రావ్యంగా మధురంగా పాడుతున్నది. కృష్ణుని చూస్తున్నట్లుగానే ఆ పిల్ల నేత్రాలు మిల. మిలా మెరుస్తున్నాయి. ఆమె చేతులు వీణుతున్నాయి. ఆపిల్ల పాటలో మునిగిపోయింది. ఆపిల్ల పుట్టుకతోనే డ్యాన్సు వచ్చినట్లుగా. పాట వచ్చినట్లుగా ఎంతో పోయిగా వున్నది. ఆ సినిమావాళ్ళు యింటిసంగతి. పిల్లసంగతి అంతామరచిపోయి పాటలో తన్మయత్వం పొందారు. ముగ్ధులై పోయివారు. భగవంతు నిచూచినట్లుగా వున్నది. ఆ మధుర గానంలో ఆ యిల్లంతా ప్రతిధ్వనించింది. కుట్టిపాడినపాటలో కృష్ణుని చిన్నతనపు చేష్టలు, గోపికల ప్రేమకలాపాలు, చిలికి పడుకు అన్నీ గోచరించినాయి. పాట ముగించి కుట్టి ఒకసారి చూచింది. సినిమా యువకుడు సంతోషం పట్టలేక కుట్టిని ఎత్తుకొని, ముద్దాడి గంతులు పెట్టుతూ. మరుసటి సినిమాకు యీాపిల్ల బాగా పనికి వస్తుంది. ఈ అమ్మాయినీ బుక్ చేస్తే గాని నీ సినిమాలో పని చేయకుండా."అన్నాడు రెండవ వానితో. తప్పకుండా తీసుకుందాం."

"యిప్పుడు మేము పోతున్నాం. పాయంత్రం వాటుగు గంటలకువస్తాం. మీ రేమీ అనుకోకపోతే అమ్మాయిని స్టుడియోకు తీసుకొనివెళ్ళి కెమెరా ముందర టెస్టుచేస్తాం పిల్లబాగానచ్చింది. అమ్మాయికి మంచి భవిష్యత్ ఉన్నది. సాయంత్రం వచ్చి మాట్లాడుతాం" అని చెప్పి వెళ్ళిపోయివారు.

ఆ రోజంతా కార్యాక్రమద్దిద్దేయి పిల్లను గురించే ఆలోచించారు. అదృష్టదేవత వారింటికి నడిచివస్తున్నదనికాబోలు వారు. యిక కాకట్లులేవు. అప్పులు లేవు. కావల్సినంత డబ్బు—యిప్పుడు

(మిగతా 8వ పేజీలో)

## ఇతర గ్రహాలపై మనుషులను పోలిన ప్రాణులు ఉండవచ్చు

లోకచుక్కల విశ్వంలోని ఇతర పదార్థాల పరిశీలనవల్ల, సూర్యకుటుంబంలో జరిగే పరిణామాల నిజస్వభావం ఏమిటో వివరించడానికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయి. లోకచుక్కల భౌతిక లక్షణాలను వాటి చలనాన్ని గురించి వివిధ దృక్పథాలతో సేకరింపబడిన అపారమైన సమాచారాన్నిబట్టి, గ్రహాలలో జరిగే పేలుళ్లు ఫలితంగానే అవి ఉద్భవిస్తున్నాయనేనిర్ణయానికిరావచ్చు లోగడ ఎప్పుడో ప్రెంచి శాస్త్రజ్ఞుడైన జోసెఫ్ లూయి లగ్రాంగిచే ప్రతిపాదింపబడి విస్మరింపబడి, 1931—82లో సోవియట్ శాస్త్రజ్ఞులచే తిరిగి ప్రతిపాదింపబడిన సిద్ధాంతాన్ని ఇది స్ఫురణకు తెస్తుంది.

లోకచుక్కలలోనూ, ఉల్కలలోనూ రోదసీ ధూళిలోనూ వివిధ గ్రహాల, ఉపగ్రహాల ఉపరితలాల పొరలకుచెందిన పదార్థాలు వున్నాయన్న విషయంలో సందేహంలేదు. వాటిలో పూర్వం సంభవించిన అగ్నిపర్వతపు ప్రేలుళ్లు ఫలితంగానే ఇవి ఉద్భవించాయి.

ఈ సిద్ధాంతాన్ని బలపర్చే ఉదాహరణలు, లోకచుక్కలకు సంబంధించిన మంచుగడ్డ ముక్కలు, గ్రహాలకు సంబంధించిన లోక చుక్కల కుటుంబాలు. బృహస్పతిలోనూ, శుక్రునిలోనూ పెద్ద ఎత్తున సంభవించే అగ్నిపర్వతపుప్రేలుళ్లు చంద్రుని ఉపరితల నిర్మాణం మొదలైనవి.

గ్రహాల సగటు సాంద్రతలను పరిశీలించడం ద్వారా ఒక మాతన వాదం బయలుదేరింది. అది సబలైనదిగానే కనిపిస్తోంది. అదేమిటంటే గ్రహాలు సూర్యునికి ఎక్కువ దూరం అవుతున్న కొద్దీ వాటి సగటు సాంద్రత మారుతోంది. ఈ గ్రహాలలో వచ్చిన పరిణామాలకు వాటి సగటు సాంద్రత ఒక చిహ్నం కాదా? ఆరంభంలో గ్రహాల సగటు సాంద్రత సూర్యుని సగటు సాంద్రతతో దాదాపు సమానంగా వుండివుండవచ్చు. తరువాత అవి చల్లబడటం మూలంగానూ. వాటిలో అగ్ని పర్వతపు ప్రేలుళ్లు సంభవించడం మూలంగానూ. వాటి ఉపరితలం మీదగల తక్కువ సాంద్రతగల పదార్థాలు బైటికి తోసివేయబడి లోకచుక్కలుగానూ ఏర్పడ్డాయి. ఉల్కాపదార్థాలుగానూ ఏర్పడ్డాయి. సూర్యకుటుంబం ఉనికిలోకి వచ్చినప్పటి నుంచీ నేటి వరకూ దానిలో ఏర్పడిన లోకచుక్కల, ఉల్కల ఇతర ఖగోళ పదార్థాల మొత్తం పరిమాణం. వివిధ గ్రహాలు గోల్పోయిన పరిమాణంతో సమానంగా వుందని అంచనా వేయబడుతోంది.

### ఖగోళ పదార్థ పరిశీలన

వివరమైన ఖగోళ పదార్థ పరిశీలన తెలుపుతున్న దేమిటంటే. గ్రహాలూ. వాటి ఉపగ్రహాలూకూడా ఆరంభంలో చాలా తీవ్రమైన ఉష్ణోగ్రత గలవాయు ముద్దలులాగనే వుండేవి. వాటిలోవున్న పదార్థాల పరిమాణాన్ని బట్టి అవి వేరువేరు వేగాలతో చల్లబడ్డాయి. మొదట వాటి ఉపరితల భాగాలు చల్లబడ్డాయి. ఆ ఉపరితలాల మీద మిశ్రమ పదార్థాలు ఏర్పడ్డాయి. గ్రహాలపైన ఒక వల్పని వెరడు, వాయువుతో కూడిన వాతావరణం ఏర్పడ్డాయని కూడా చెప్పవచ్చు. అ దశలో వేడి నీటి సముద్రాలు వుండేవని కూడా చెప్పవచ్చు. గ్రహాల అంతర్భాగంలో కూడిన వాయు పదార్థాలు. గోళపుపై వెరడు సమ్రద్దలు చేసుకుని పైకి వస్తాయి. అవే అగ్నిపర్వతపు ప్రేలుళ్లు మొదట ఇది బలహీనమైనవిగా వుంటాయి. గోళపుపై వెరడు ఎక్కువ దళసరి అయి. ఎక్కువ గట్టిపడితే తత అగ్ని పర్వతపు ప్రేలుళ్ళు ఎక్కువ తీవ్రమైనవిగానూ. విశాళకరమైనవి గానూ వుంటాయి.

ఉదాహరణకు పెద్ద గ్రహాలనే తీసుకుని చూద్దాం. వాటి పై వెరడు ఇంకా వేడిగానే వుందనినమ్మకానికిఆధారాలు న్నాయి. వాటి లోపలి నుంచి బైటికి వచ్చే వేడిమే వాటిచుట్టూ వుండే వాతావరణాన్ని వాయు రూపంలో వుండేటట్లు చేస్తోంది. హైడ్రో కార్బన్ మిశ్రమాలతోకూడిన వెచ్చని సముద్రాలపై క్రియాశీలమైన వాతావరణపు ప్రభావం మూలంగాఅవిప్రాథమిక జీవపదార్థానికి నిలయాలవుతాయి. ఆతరువాతఅక్కడ జీవ పరిణామ క్రమం ఏర్పడుతుంది.

లోక చుక్కల రూపంలో రోదసిలోకి విసరబడే మంచు. గడ్డలు రోదసిలో వుండే జీవపదార్థాన్ని కొన్ని లక్షల సంవత్సరాల పాటు సూర్యుని నుండి వెలువడే అల్ట్రావైలెట్ కిరణాల నుండి. ఎక్సరేల నుండి, ఇతర రేడియేషను నుండి రక్షిస్తాయి. అవి ఇతర గ్రహాలను ఢీకొన్నప్పుడు వాటి ఉపరితలం మీద జీవాణు బీజాలను ప్రవేశపెడతాయి.

భూగోళపు ఉపరితలం మీదికి రోదసి

(మిగతా 4వ పేజీలో)

బేబీకి బహుమతులు తీసుకొని వాళ్ళందరూ చాలా దూరం నుంచి వచ్చారు. "నీకు నా బలాన్నిస్తాను." అని ఏనుగ మీంకారం చేసింది. "నేను, నా శక్తి" అని లేడి సడిగింది. "నా బలమైన పళ్లు" అని కుందేలు అంది. "చక్కటి దృష్టి" పిల్లి మ్యావ్‌మంది. "దృఢమైన ఎముకలు." సింహం గర్జించింది. "రోగాలకు విరోధకము" ఎలుగుబంటి ఎలుగెత్తింది.

"ఈ అన్ని దీవనలను ఈ అద్భుతమైన అమూల్ డబ్బాలో నీకు ఇస్తాను," అని తెలివిగల గుడ్లగూబ కూసింది.

అమూల్ బేబీ ఫుడ్ మీ బేబీకి కావలసిన విటమిన్‌లు కలిగియున్నది

శీతలదేశమునకు రిఫ్రిజిరేటర్లు: VOLTAS వోల్టాస్ లిమిటెడ్

బల్గేరియన్ కథానిక:

# నడిపించిన వాడిని నేను!

అసలు మొదట మీకో విషయం చెప్పాలి. ఒకప్పుడు నేనూ అందరి లాగానే మామూలుగా సంతృప్తిగా వుండే వాడిని అదంతా మూడేళ్ళముందు- నేను కారు కొనడానికి పూర్వం! అత్యంత సురక్షితమూ చవకా అయిన వాహనం మీద- అంటే బాళ్ళ మీద పోయిగా రోడ్లు ప్రక్కగా నా ఇష్టం వచ్చినవారిని కాటుకుంటూ వెళ్ళేవాడిని నా ఇష్టం వచ్చిన వేగంతో వెళ్ళేవాడిని; నాచిత్తం వచ్చినచోటఆగేవాడిని"ఒకవైపు దారి"- "ఇటు ప్రవేశింపరాదు"-వంటి బోర్డుల కోసం చూడకుండా వెళ్ళగలిగేవాడిని.

ట్రాఫిక్ పోలీసులూ, వారి పరికరాలు ఈ గొడవంతా లేకుండా కావలసినచోట ఆగి. కావలసినంత తిని, తాగే వాడిని, ఇక నడుస్తుండగా ఇష్టం వచ్చినట్లుతేడాలాడించవచ్చును; చప్పుళ్ళుచేయవచ్చును. అసలు లైసెన్సు అవసరమే లేదు. మిమ్మల్ని నుందలించేదల్లా మీ ఇల్లాలొక్కతే; మరి ఆ మందలింపు ఆవెపరా ఎక్కడానివుంచబోరాయె ఎవరన్నా తుంటరి పెధవలు డ్రైమిగ్ అద్దాల్నో పరిలయ్స్నో, ప్రక్క దీపాలనో పొంగలించుకు పోతారన్న భయం లేదు అంతగాపోతే మీలోపాలు పోవచ్చు వంకతో మరి మీ కేదయిలా—అయితేపర్వీస్

## గెంజో తుజౌనోవ్

స్టేషన్‌కు బదులుగా ఆస్పత్రికి తీసుకు వెళతారు. రెండుపోట్లా కాచుకోవలసి వుంటేవచ్చుతుంది. కనీసం ఆస్పత్రిలో చికిత్సకు డబ్బులేమీ పుచ్చుకోరు పోతే, కాగాలేని భాగాన్ని డాక్టరు—ఏమ్ తిన్నో పుచ్చుకునో బాదడుకదా! నిదానంగా కగాలెనో పరీక్షిస్తాడు; మహా అయితే ఎలక్ట్రోకార్డియోగ్రామ్‌తో మీ కార్బు క్యాటర్ 'ను చూస్తాడు.

ఇక పెయింట్ పమ్పవ్ పరిష్కారం కాలకులళం, మీకు కావలసిన రంగు పెన్నుకుని. పొర్కులోకెళ్ళి "ఆపుడే రంగు వేయబడనది" అని రాసివున్న కెంచిమీద కూర్చుంటేచాలు. లేదా గ్రాత్తగా ఇల్లు కడుతున్నచోటికి వెళితే పరిపోతుంది.

మొత్తంమీద జీవితం అద్భుతంగా వుండేది. నా అవసరాలకు నా జీతం సరిపోయేది. 100 కిలోల దూరానికి నేను చాలా తక్కువ ఖర్చుపెట్టేవాడిని. ఎపుడయినా ఏ హోటల్లోనో, పానశాలలోనో కాస్త ఎక్కువసేపు 'పార్క్' చేస్తే అధికంగా ఖర్చయ్యేది.

ఉన్నట్లుండి నా మెదడులో ఆ ఆలోచన మెరిసింది, కారుకొనాలి అనిపించింది. భార్య ఇద్దరు పిల్లలపోషణకై పడుతున్న శ్రమ చాలదన్నట్లు కాని ఈ మనసులోకి పదన్నా అభిప్రాయం వస్తే దాన్ని వదిలించుకోవడం మహా కష్టం.

కనుక తక్షణమే వెళ్ళి డ్రైవింగు నేర్చుకోగలిగాను డ్రైవింగ్ పరీక్ష పాసయి కారు కొనడానికి బయలు దేరాను. ఒక ప్రతిభావంతుడైన మెకానిక్ స్నేహితుడిని వెంటబెట్టుకుని వెళ్ళాను. అతడయితే కారు ఇంజనూగ్రహించి ముమ్మందు కష్టాలేమీరాకుండా చూస్తాడని నమ్మకం. అంటే నాకేమీ తెలియదని అనుకునేరు- ఒకరిద్దరుంటే మంచిదని పరే, ఇద్దరం కలిసి కారునెన్నికచేశాము డబ్బు నేను చెల్లించాను, అతడు స్టీరింగ్ చక్రంవద్దకూర్చున్నాడు 15 నిముషాలలో కారు మా తోటలో వుంది.

ఈ సంతోష సమయంలో—చాలా డ్రింక్ లే పుచ్చుకున్నాము నా మిత్రుడు ఇంటికి బయల్దేరుతూ అన్నాడు- "రేపు నేను వచ్చి రిజిస్టర్ చేయిస్తానుకారుని"

"ఏమిటీ? అలాంటి మాటలతోనన్న సమానపరుస్తావేం? అరునెలల శిక్షణకు 45 లెవాలు చెల్లించాను. 12 గంటల డ్రైవింగ్ అనుభవంవుంది అట్లాంటివాడిని నా కారుని లైసెన్సుకు నేనడుపుకు పోలేనా!

నేను భలే కోపంతో అన్నాను కాలోలు మిత్రుడు సరేనని వెళ్ళిపోయాడు.

మరుసటిరోజుఉదయంబహ్మాండంగా వుంది తోట ద్వారంతెరచి కారుఇంజన్ స్టార్ట్ చేయడానికి యత్నించాను. కాని ఎంత ప్రయత్నించినా ఆఇంజను చప్పుడే చేయలేదు.

అపుడు—మాకు డ్రైవింగ్ క్లాసులో చెప్పినది ఒకవిషయం గుర్తుకొచ్చింది. "ఇంజన్ స్టార్ట్ కాకపోతే హేండిల్ ను బాదండి"

కనుక హేండిల్ ని తీసి. ముందువైపు తగిలించి త్రిప్పసాగాను. నేను కుడివైపు తిప్పితే అది ఎడమవైపు తిరగసాగేది. ఒకపారయితే దామ్మనివచ్చి గడ్డానికి కొట్టుకుంది. కాస్తవుంటే దవడపూడి పడిపోవలసింది!

మళ్ళీ ఒకపారి త్రిప్పేసరికి ఆ వెధవ తీసుకు హేండిల్ ఎక్కడికి వెళ్ళిందను కున్నారు—ఎగిరివెళ్ళి ప్రక్కింటివాళ్ళ తోటలో పడింది.

ఎట్టకేలకు దానిని పట్టి తచ్చి, మళ్ళా త్రిప్పగా కారువున్నట్లుండి గర్జించి నా మీదకురికింది. నేను ఎగిరి దుమికి పరుగెడితే ఆకారు నా వెంట బడింది.

ఉన్నట్లుండి వెనక్కుచూస్తే అది ఆగి వుండడం కన్పించింది. అతి జాగ్రత్తగా దానిని సమీపించి ఒక్కతాపు తన్నాను "ఎందుకట్లా ప్రవర్తిస్తున్నదీ కారు!" అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను.

"మీరు గియిరీ లో వుండగా దాన్ని స్టార్ చేస్తున్నారు గనుక—" అని గుమ్మంలో నుండి ఒకగొంతు వినిపించింది. అటుచూద్దునులద చాలమంది నిల్చుని వేడుక చూస్తున్నారు.

నేను మళ్ళీ ఇంజన్‌ను స్టార్ట్ చేసి కారుని వెనక్కునడిపాను నాముందున్న అద్దంలో చూస్తే. ఆ గుంపుగుర్తా ప్రాణభీతితో చెల్లాచెదరవడం కనుపించింది.

మా తోటనుండి వెనక్కునడిపి. ఎడమకుత్రిప్పి ఆగాను. అరె! ఇదేమిటి ఇక్కడోతోట వుంది!

ఆ అదేవంగతి. నేను కంగెకు అడ్డంగా పడి ఎదురింటివారి తోటలోకి వచ్చానన్న మాట. మళ్ళీబయలుదేరి, తిన్నగా వీధిలోకిచేరి, అక్కడినుండి ట్రాములైను వెంబడిపడి వంతెన వేపుమాంచి, వేగంతో పోనివ్వసాగాను. వ్యవసాయ కళాశాల విద్యార్థులు అంత హడావిడిగా పరుగెడుతున్నారేమిటి? తరగతులకు పైమయిపోయింది కాబోలు!

వంతెనదాటి లోలివార్డువైపు వెళ్ళసాగాను. అక్కడ ముగ్గురు పోలీసులు ఎదురయ్యారు, చేతులు చేశాను.

వారిలో ఒక రడిగారు "అయినా రోడ్డుపక్కన పేవ్ మెంట్ మీద నడుపుతున్నావేమిటి కారునూ?"

"ఎందుకంటే రోడ్డుమీదకన్న పేవ్ మెంటుమీద పాదచారులు తక్కువగనుకా—" అన్నాను.

"మీరు మూసేసిన వీధిలోకి ఎందుకు వచ్చారు?"

"ఏమిటీ-మూసేసిన వీధా? అయితే ఆ ట్రామ్‌బండి ఎలాపోతూంది అంటా? ఏమిటి మీఉద్దేశ్యం ట్రాము డ్రైవర్లయితే ఎటుపడితే అటు పోవచ్చునుగాని మాబోటి పూఫర్లు—?

"మీరు పూఫరా....పరిసరి"

వాళ్ళు నాకు నమస్కరించి వెళ్ళిపోయారు.

నేను లొలివార్డుమీదుగా డ్రైవింగ్‌ను చేరుకున్నాను. అక్కడ బస్సులు ట్రాలీలు, కార్లు లారీలు లెక్కలేనన్ని మంది పాదచారులు గుంపుగూడున్నారు. అసమూహం మధ్యలోకి ఎలాగయితేనేం జొరబడి—కారుకూపి ఒక డ్రైవరు నడిగాను— "ఏమిటిభాయ్— వంజరుగుతూంది?"

"బ్లీజ్—పోఫియారేస్ జరుగుతూంది" అన్నాడతడు—నా ధూళినిండిన, రిజిస్ట్రేషన్‌కు వెళుతున్న కారునుచూచి.

ఒక పోలీసుకార్లు ఎదుట నిలబడి అరిచాడు— "మేము జవాన్ని తొలగమని మీకు దారినిస్తాము. మీరు తక్షణం వెళ్ళిపోతే మళ్ళీ మూసివేస్తాం— బాల్కీంకన్నె నిముషాలలో వస్తున్నారు.

పరే. దారి ఏర్పడింది. అందరూ వెళ్ళారు, నేను తొంరగా బయలు దేరాను.

కాని వంజరిగిందనుకున్నారు, పరిగ్గా అక్కడే—దారిమధ్యన ఆగిపోయింది నా కారు. ఇంజన్ పిచ్చికుక్కలా అరుస్తూంది కాని కారుమాత్రం అంగుళమైనా కదలలేదు. ఏమిటేమిటోలాగాను. కొట్టాను, తొక్కాను. ఉహు, లాభంలేకపోయింది, అన్ని కార్లూ ప్రక్కకు తొలగిపోయాయి. దారి మూసేస్తున్నారు. కాని నేను మాత్రం నడిరోడ్డుమీద వుండిపోయాను. ఒక అరడజనుమంది పోలీసులు నా కిటికీ వద్ద నిల్చుని చేతులు విసురుతూ గద్దించసాగారు. చూస్తున్న జనమంతా రుమాళ్ళు ఆడిస్తూ హర్షధ్వానాలు చేయసాగారు. ఒక పోలీసు బల్గేరియా హోటలువైపు వేలు చూపించాడు. రేసులో పాల్గొనే కారు అతివేగంతో బయలు దేరడం కనబడింది ఇంకేముంది నేను వచ్చుడి అయిపోయాను అనుకున్నా నొకక్షణం.

మరుక్షణం నాకారు గాలిలో తేలింది ఇరవై మంది బలిష్టులు దానిని అలా మోసేశారు. కాస్సేపు తర్వాత నన్ను నాకారునూ విశ్వవిద్యాలయం గుమ్మం దగ్గర పడేశారు.

అపుడు ఇంజన్ కదలసాగింది. ముందు దీపాలు వెలగసాగాయి. అవమానంతో భూమిలోకి కుంగిపోవడానికి సిద్ధంగా వున్నాను నేను.

నాకారును మోసిన వాళ్ళప్పుడే ఆరేసును చూడడానికి వెళ్ళిపోయారు

సిగరెట్టు వెల్గించి. కాస్త పర్దుకుని ఆలోచించాను, నా కళ్ళు మళ్ళీ ఇటు వచ్చేలోగా వెళ్ళిపోవడంకన్న ఉత్తమమైన పనిలేదు. అపనే చేశాను.

ఇది జరిగి మూడేళ్ళయింది. ఆ అవమాన భారం కొంత సడలింది. కనుకనే ఈకథను మీకు చెప్పాను మరి.

## ప్రాయశ్చిత్తం

(1వ పేజీ తరువాయి)

తవద్దూ:"

పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఆమెబలవంతంగా తప్పటడుగులు వేసింది. వూబిలో పొరపాటున కాలుపడుతత మాత్రాన కాలునరికేస్తామా? శుద్ధి చెయ్యాలి. జరిగిన పొరపాటుకు స్వామీజీ అంగీకరిస్తే ప్రాయశ్చిత్తంగా సీతనుభార్యగా స్వీకరించటమే మార్గమనిపిస్తున్నది. సంస్కారవంతుడైన ఆమెకుమారుడు కూడా యీవిషయం కాదనడనుకుంటాను."

"అయితే స్వామీజీదిన్నుడే"

"యింతకు స్వామీజీఎవరు తాతగారూ?"

"ఆస్వామీజీ పేరు చలపతిరావు"

"ఆ! మీరా...." ఆశ్చర్యపోయాడు హిమవంతబాబు.

తడంఆగి హిమవంతబాబే అన్నాడు "తాతగారూ ఆరుకేమీరంత ఖోశ అనుభవిస్తున్నారు. ఆ అబలకు అన్యాయం జరిగిందని కుమిలిపోతున్నారు. పశ్చాత్తాపతో వీరు మాలిన్యంరహితులయ్యారు చెసినతప్పుకు నిష్కృతికోసం వెతకటంకంటే సుహృద్భావం పదీలేదు మీరు ఆమెను మీ కుమారుణ్ణి అర్థించండి. వారుమిమ్మల్ని అర్థం చేసుకోకపోరు. యింతకిఆమె యిప్పుడెక్కడుంది!"

"ఇక్కడే దగ్గర్లో వెంకటాపురం అనే గ్రామంలో"

"అవును ఆ మెను మీ రెప్పుడు చూశారు?"

"నిన్న....నీకు మినపసున్నుండలు తీసుకొచ్చినప్పుడు"

హిమవంతబాబు ఊహించని యీ సంఘటనకు విచలితుడై పోయాడు ఏమాట్లాడాలో తోచలేదు.

చలపతిరావుగారి కళ్ళల్లోకి లోతుగా చూశాడు. ఆయన నిజబేతాలు హిమవంతబాబుపై ఆప్యాయతను, అనురాగాన్ని కురిపించాయి. ఆకళ్ళల్లో మౌనం, ద్రోహం కనిపించలేదు. హిమవంతబాబుకు. భార్యను, కుమారుడ్ని ఎప్పుడు దగ్గరకు తీసుకుంటామానే ఆదుర్దాగోచరించింది అంతాలర్థమైంది వార్తాక్యంలో ఆయన్ని యింకా కాదనేవారుగురిచేయటం న్యాయం కాదనిపించింది హిమవంతబాబుకు. అందుకే అన్నాడు.

"సాన్న....రండి అమ్మదగ్గరకెడదాం"

చలపతిరావుగారికి ఆనందం ముంచుకొచ్చింది"

అయితేనన్ను క్షమిస్తున్నావుకదూ" అనిమాత్రం అన్నారు కొడుకు సగట్టిగా కౌగలి చుకుంటూ.

## ఇతర గ్రహాలపై జీవజాలం

(1వ పేజీ తరువాయి)

నుంచి మనుగడ్డలు వచ్చి పడినట్లు చారిత్రిక సాక్ష్యంవుంది. దళసరి మంచు గెడ్డల పొర జీవపదార్థాన్ని, మైక్రోబులను. సూక్ష్మ జీవులను కాపాడతాయి ఈపని రోదసిలోనూ జరవచ్చు. గ్రహాల ఉపరితలాల మీదా జరగవచ్చు. సూర్య కుటుంబంలోని గ్రహాల మధ్య జీవపదార్థి మార్పిడికి తోక చుక్కలు ఉల్కలు ఒక సాధనంగా ఉండవచ్చు.

భూగోళం మీద వున్న అన్ని రకాల జీవ రూపాలూ ఇతర గ్రహాల ఇప్పుడున్న లేక ఒకప్పుడు వుండిన ప్రాణుల రూపాలను పోలి వుండడానికి ఎక్కువ అవకాశం వుంది ఈ జీవుల పరిణామంలో ఏదో ఒక దశ ఇప్పుడు చంద్రమండలం లోనూ, అంగారకుని లోనూ బుధుని లోనూ వుండి వుండాలి. ఇతర పెద్ద గ్రహాలలోనూ, వాటి ఉప గ్రహాలలోనూ అతి సూక్ష్మ జీవులుండవచ్చు.

ఖగోళపదార్థాల పరిశీలకుల దృష్టిని శుక్రుని మీది పరిస్థితులు ప్రత్యేకించి ఆకర్షిస్తాయి. శుక్రుని ఉపరితలం మీద కొన్ని చోట్ల ఉష్ణోగ్రత చాలా తక్కువగా వుంటున్నప్పటికీ, తీవ్రమైనవాతావరణ మార్పులు జరుగుతున్నప్పటికీ అక్కడ ఉన్న తరూపం చెందిన ప్రాణులు వుండి వుండాలి. శుక్ర గ్రహం మీద ప్రాణులు, భూగోళం మీద ప్రాణులు అభివృద్ధి చెందిన విధంగానే అభివృద్ధి చేందివుండాలి. కొవేలసంవత్సరాల క్రితం శుక్ర గ్రహంమీద పెద్ద ఎత్తున సంభవించిన మార్పులు అక్కడి ప్రాణుల అభివృద్ధిని చాలవరకు నిరోధించి వుండవచ్చు. కాని, అది అక్కడి ప్రాణులన్నిటి నీ నాశనం గావించి వుండవు. భూగోళం మీద జరిగిన సంఘటనలనే అందుకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. కాల క్రమంలో భూగోళం మీద కూడ అనేక అగ్ని పర్వతపు ప్రేలుళ్లు సంభవించాయి కాని వాటి మూలంగా భూగోళం మీది ప్రాణులన్ని నాశనం కాలేదు. కొత్త పరిస్థితులకు పరిణామాలకు అలవాటు పడగల అద్భుతమైన శక్తి ప్రాణులకు వుంది. దాని మూలంగా భూగోళం మీద అవిమరింత అభివృద్ధి చెందాయి. శుక్ర గ్రహం చుట్టూ దట్టమైన మబ్బు తెరలు వుండటం మూలంగా అక్కడ ప్రాణులున్నాయని చెప్పగల ప్రత్యక్ష సాక్ష్యం మనకు లభించడం లేదు.

ఉద్భిజ్జ ప్రపంచంలోనూ, జంతు ప్రపంచంలోనూ నేడున్న అసంఖ్యాకమైన రకాలకూ, గ్రహాల మధ్య తోక చుక్కల ద్వారా మార్పిడి అవుతున్న జీవ పదార్థానికి కొంత వరకు సంబంధం వుందని భావించబడుతోంది. భవిష్యత్తులో మన అంతరిక్ష యాత్రికులు ఇతర గ్రహాల మీద కూడా భూగోళం మీద వున్న మాదిరి ప్రాణులనే చూడవచ్చు.

(సౌజన్యం)

## మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం

విజయవంతమైన వెనుకెంటనే రష్యాలో ఆర్థికంగా తీసుకొనబడిన తొలి చర్యలలో ఒకటి బ్యాంకుల జాతీయకరణం. ఈ బ్యాంకుల జాతీయకరణ చట్టాన్ని మహోపురుషుడు లెనిన్ రూపొందించి పెట్టారు దీనితో బ్యాంకింగ్ వ్యవస్థపైన ప్రభుత్వానిదే గుత్తాధికారమైంది దేశంలోని బ్యాంకులన్నింటినీ ప్రజా బ్యాంకుక్రింద ఏకీకృతంచేసి, వాటిని సంఘటితం చెయ్యబడ్డది. దీనితో బ్యాంకులన్నీ ప్రజాపరమై, ప్రభుత్వం ఈ అత్యద్భుత ధనపరిగణనలెక్కచూపే, నియంత్రణ సాధనమైన బ్యాంకింగ్ వ్యవస్థను, విస్తృతంగా, ఫలప్రదంగా వినియోగించుకొనటానికి అవకాశం లభించింది. ఆర్థిక వ్యవస్థలో సోషలిస్టు పరివర్తన రావటానికి, ప్రజా సంక్షేమ రంగంలో అభివృద్ధిని సాధించటానికి యిది దోహదంచేసే ప్రయోజనకారి అయింది

బ్యాంకుల జాతీయకరణ శ్రామిక ప్రజా ప్రయోజనాలకు. బ్యాంకులలో సొమ్మును ఉంచుకొనే వారి ప్రయోజనాలకు అడ్డంకి కాలేదు. బ్యాంకులలో డబ్బు పెట్టుకొన్న డిపాజిటరు దానిని తమ అభిమతానుసారం తిరిగి తీసుకొని సేవింగ్స్ బ్యాంకులలో నిలువచేసుకొనే అధికారాన్ని పొందారు.

ప్రైవేటు బ్యాంకుల పేరుమొత్తాలు ప్రభుత్వ పరమైనాయి. ఆ బ్యాంకుల వస్తువులువలు కూడా రద్దయినాయి ఇందుకు ఏ విధమైన నష్టపరిహారపు చెల్లింపులకు తావివ్వలేదు ఎందుచేతనంటే రష్యన్ విదేశ బూర్జువాలు సంపన్నులైన భూస్వాములు ప్రాబల్యం పూర్తిగా పడిపోయింది. లక్షోపలక్షల మంది శ్రామిక ప్రజలకు మునుపటి ఆ భూస్వాముల దోపిడినుంచి విముక్తిలభించింది. ఆసంపన్నులకు, గుత్త పెట్టుబడిదారులకు, పెట్టుబడులను తమ గొప్పిటలో వుంచుకొని, వాటిని తమ అభిమతానుసారం పంపకంచేస్తూ మార్పిడి చేస్తూ సాహసించి అనిశ్చితమైన స్పెక్యులేషన్ వ్యాపారాలనుచేస్తూ లాభాలను పొందే అవకాశంలేకుండా పోయింది

ఈ బ్యాంకుల జాతీయకరణంద్వారా ప్రభుత్వం పరిశ్రమల వ్యాపార ప్రయోజనాలు పెట్టుబడులను ఏకకాలంలోనియంత్రించి, సక్రమంగా వాటినినిర్వహణలో పెట్టగలిగింది. అప్పటిలో సోవియటు రష్యాలో ఈ ప్రయోజనాలు పెట్టుబడికి శక్తివంతమైన స్థానాన్ని ఆక్రమించుకొనే ఉన్నది. పెట్టుబడిదారీ సంస్థలను ప్రభావితం చెయ్యటానికి. రుణ వ్యవస్థను. సగదు చెల్లింపు పద్ధతిని క్రమబద్ధంచేసి అనుకూల పరిస్థితులను సృష్టించుకొనవలసి వచ్చింది.

ఈ బ్యాంకుల జాతీయకరణం. అంతర్జాతీయ సామ్రాజ్యవాదంపైన కూడా పెద్ద దెబ్బతీసింది రష్యాలో జాయింటు స్టాక్ బ్యాంకులు, అదివరలో, ఆ అంతర్జాతీయ సామ్రాజ్యవాదానికి పెద్ద అండగా ఉంటూ వచ్చాయి. రష్యన్ బ్యాంకులలో విదేశ పెట్టుబడులు పెట్టబడరాదని. తద్వారా రష్యన్ ప్రజలను దోచుకొని పెద్ద పెద్ద లాభాలను గడించుకొనటానికి అస్కారం లేదని సోవియటు ప్రభుత్వం స్పష్టపరచి. విదేశ పెట్టుబడులపై పెద్ద ఆంక్షను విధించింది ఈ బ్యాంకుల జాతీయకరణంవల్ల విదేశ పెట్టుబడుల దోపిడినుంచికూడా రష్యన్ ప్రజలకు విముక్తి లభించింది. ఇంత

# బ్యాంకుల జాతీయకరణ

మాత్రంతో బ్యాంకుల జాతీయకరణ ప్రాధాన్యాన్నంతటిని నిరర్థకీకరించినట్టు కాదు. బ్యాంకులు ప్రజాపరం చెయ్యబడటం వాటిపై ప్రభుత్వాధిపత్యం చెలకొనటానికి పునాది అయింది. బృహత్తరమైన బ్యాంకింగ్ వ్యవస్థను. ఆర్థికాభివృద్ధికి. ప్రజా జీవిత ప్రమాణాలలో ఉన్నతిని సాధించటానికి పెద్ద ఎత్తున కృషి చెయ్యగలిగింది.

దేశవ్యాప్తంగా శాఖోపశాఖలతో ఒక పెద్ద బ్యాంకింగ్ వ్యవస్థ, సుసంఘటితంగా పనిచెయ్యసాగింది. వివిధ సంస్థలకు అండదండ అయింది. బ్యాంకులు వేటికవి చెదురు చెదురుగా వుంటూ పరస్పరం పోటీపడుతుండే దుస్థితికూడా తప్పిపోయింది. ప్రజాపయోగకతలను పరిపూర్తిచేసే హేతుబద్ధమైన ఒక చక్రాన్ని సుదృఢమైన బ్యాంకింగ్ వ్యవస్థ అవతరించింది

బ్యాంకులు. ఆ బ్యాంకుల యిచ్చిపుచ్చుకోవడాలవల్ల వచ్చే ఆదాయాలు ప్రభుత్వాధీనం కావటంవల్ల; ఒకనాటి వెనుకబడిన వ్యవసాయ దేశాన్ని. అత్యున్నతంగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశంగా పరివర్తింపజేసుకొనటానికి సోషలిస్టు పారిశ్రామీకరణానికి తోడ్పడటానికి ప్రభుత్వానికి ఎంతో వీలుకలిగింది ప్రభుత్వపు బడ్జెట్ నిధులద్వారానే గాకుండా సోవియట్ బ్యాంకింగ్ రుణ వ్యవస్థ ద్వారా సైతం ప్రభుత్వం. భారీ పరిశ్రమాభివృద్ధికి పథకబద్ధంగా ద్రవ్య సహకారాన్ని సమకూర్చి పెట్టగలుగుతున్నది. ప్రభుత్వ బడ్జెట్‌లో కొత్త పెట్టుబడి నిర్మాణానికావశ్యకమయ్యే ద్రవ్యసేకరణ ఈ బ్యాంకుల ద్వారానే కొనసాగించబడుతున్నది. పెట్టుబడి నిర్మాణంపైన ఆర్థిక నియంత్రణను, పూర్తిగా. సమర్థవంతంగా కొనసాగించుకొనటానికి ప్రభుత్వానికి ఈ బ్యాంకింగ్ వ్యవస్థే గట్టి సాధన అయింది. ఆర్థిక సాధనాలన్నింటినీ కూడగట్టి, అవి సమర్థవంతంగా క్యాపిటల్ పెట్టుబడులకు వినియోగపడేట్టు తోడ్పడుతున్నది ఈ బ్యాంకింగ్ వ్యవస్థే.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా సాధించబడుతున్న మహత్తర విజ్ఞానశాస్త్ర సాంకేతిక విప్లవానికి ప్రభుత్వం పోషకంగా బ్యాంకుల ద్వారానే ద్రవ్య సాహాయం చేస్తున్నది నూతన సంస్థల నిర్మాణ వ్యయాలలో దాదాపు 50 శాతం మేరకు పునర్నిర్మాణ ఖర్చులు నూటికి నూరుపాళ్ళు ఆధునికోపకరణముల స్థాపనకు ఆ సంస్థలకయ్యే వ్యయాల మొత్తాలకు. బ్యాంకు రుణ రూపంలో ద్రవ్యాన్ని సమకూర్చి పెడుతున్నది బడ్జెట్ లో ముదింపు చెయ్యబడే క్యాపిటల్ పెట్టుబడులకు కావలసిన మొత్తాలు కూడా ఈ బ్యాంకింగ్ వ్యవస్థలోనే కేంద్రీకృతం చెయ్యబడుతున్నాయి.

సోవియట్ ప్రభుత్వపు తొలి సంవత్సరాలనుండే స్టేట్ బ్యాంకు ద్వారా వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున ద్రవ్య సహకారమివ్వటం జరుగుతున్నది. వ్యక్తిగత వ్యవసాయి దారులు ఉంటూ వచ్చినందున, ఆ వేద రైతులకు రుణ సహకారాన్ని యివ్వటానికి సోషలిస్టు ప్రభుత్వం రుణ సహకార సంఘాలు బలపరిచింది ఆ రుణ సహకార సంఘాలకు స్టేట్ బ్యాంక్, పెద్దపెద్ద మొత్తాలను ఒక క్రమాన యిస్తూ సహాయపడుతూ వచ్చింది.

సమిష్టి క్షేత్రీకరణం ఉద్రుతస్థాయిని అందుకొనడంతో క్షేత్ర వ్యవసాయానికి పెద్ద ఎత్తున రుణ సహకారానికి మివ్వవలసి వచ్చింది మొదటిపంచవర్ష ప్రణాళిక కాలంలోనే వ్యవసాయ రంగానికి 2 600 మిలియన్ల రూబుళ్ళ రుణ సహకారమివ్వబడ్డది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆ మొత్తం 3.000 మిలియన్ల రూబుళ్ళ మేరనందుకొన్నది సమిష్టి క్షేత్రీకరణ ప్రగతికి యిది దోహదకారి కావటంతో ఆ ఉద్యమం, 1935 కల్లా పరిపూర్తి అయింది.

ఈ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా సోవియట్ ప్రభుత్వం, ప్రభుత్వ క్షేత్రాలకు. సహకార వ్యవసాయ సంస్థలకు. సమిష్టి క్షేత్రాలకు ప్రస్తుతం పెద్ద ఎత్తున రుణ సహాయం చేస్తున్నది. యంత్రాలను, రసాయన ఎరువులను ఖరీదు చేయడానికి, ఉత్పాదక శక్తులను నిర్మాణానికి. భూమిసే ఆకృష్టి పరచుకొనడానికి వర్తమాన ఉత్పాదకాశక్తి కదలను వెర పెర్చుకొనడానికి, సమిష్టి క్షేత్రదారులు చేసిన పనికి ప్రతిఫలాల చెల్లింపులకు ఆ సంస్థలు ఆ మొత్తాలను వినియోగించుకొంటున్నాయి.

వస్తు సామాగ్రి ఉత్పత్తిని అధికం చెయ్యటానికి బ్యాంకయిచ్చే ఈరుణ సహకారం చాలావరకు ఉపయోగపడుతున్నది. ప్రభుత్వ సహకార వాణిజ్యంలో చేలామణి అవుతున్న పెట్టుబడిలో 70శాతం, స్టేట్ బ్యాంకు రుణ రూపంలో సమకూర్చి పెట్టినదే.

ఈ నాడు, సోవియట్ దేశ బ్యాంకింగ్ వ్యవస్థకు పునాదిగా ఉన్నదిస్టేట్ బ్యాంక్, డబ్బు మొత్తం దీనిద్వారానే విడుదల అవుతున్నది. జాతీయ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన స్వల్పకాల రుణ వ్యవస్థీకరణ యావత్తూ యీ స్టేట్ బ్యాంక్ లోనే కేంద్రీకృతమై ఉన్నది: దేశపుడబ్బు లెక్కకు సగదు విడుదలకూ అదేకూడాలి స్థానంగా వ్యవహరిస్తున్నది. ఈ స్టేట్ బ్యాంకు. ఈ నాడు దేశవ్యాప్తంగా 4 011 శాఖలతో విస్తృతంగా పనిచేస్తున్నది. ఈ శాఖలు గాక ఈ బ్యాంక్ పర్యవేక్షణ క్రింద 73 715 సేవింగ్స్ బ్యాంకులు పనిచేస్తున్నాయి

సోవియట్ దేశపు బ్యాంకింగ్ వ్యవస్థకు రెండవదన్న కన్‌స్ట్రక్షన్ బ్యాంకు ఈ బ్యాంకు, క్యాపిటల్ పెట్టుబడులను సమకూర్చిపెట్టటానికి ఉద్దేశితమైనది. ఈ కన్‌స్ట్రక్షన్ బ్యాంకుకు, నిర్మాణకార్యక్రమాలను పెద్దఎత్తున కొనసాగించే నగరాలలో 448 శాఖలున్నాయి. కన్‌స్ట్రక్షన్ బ్యాంకు శాఖలు లేని చోట్ల అక్కడ వ్యవహారాలను స్టేట్ బ్యాంక్ శాఖలే నిర్వహిస్తుంటాయి. ఈ విధంగా బ్యాంకింగ్ సంస్థలు తనవులను చక్కగా పంపిణీచేసుకొంటూ వ్యవహరించే యీ మాత్రంవల్ల, సిబ్బంది అనుసరించి అంతకు ముందు చేయబడిన కొన్ని పొరపాట్లు సవరించబడ్డాయి.

### నూతన పంచవర్ష ప్రణాళిక

గ్రామీణ ప్రాంతాల, పట్టణ ప్రాంతాల జీవన వ్యయప్రమాణాలను సన్నిహితం చేయడంలో నూతన పంచవర్ష ప్రణాళిక పెద్ద ముందడుగు వేసింది. ఆ ప్రణాళికలో వ్యవసాయాన్ని బాగా అభివృద్ధి చేయడానికి. వ్యవసాయానికి తోడ్పడే పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయాన్ని పారిశ్రామిక ప్రాతిపదికపైకి తీసుకురావడానికి అనుకూల పరిస్థితులను కల్పించేటందుకూ కార్యక్రమం వేయబడింది. ఇదంతా కూడ గ్రామీణ ప్రాంతాల, పట్టణ ప్రాంతాల జీవితాల మధ్యనున్న సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక వ్యత్యాసాలు క్రమంగా తొలగించేటందుకు పాదార్థిక ప్రాతిపదికను ఏర్పరుస్తుంది.

ఒక ట్రాక్టర్ల విషయమే తీసుకుంటే వ్యవసాయ రంగానికి 1.79 000ట్రాక్టర్లను. అంటే ఇదివరకున్న వాటికంటె 1 లక్ష అదనపు ట్రాక్టర్లను సప్లయి చేయడానికి ప్లాను చేయబడింది. అలాగే వ్యవసాయ రంగానికి సప్లయి చేయబడే విద్యుచ్ఛక్తి రెట్టింపు అవుతుంది. అంటే సాగుకిందున్న ప్రతి 100 హెక్టారుల భూమికి 214 అశ్విక శక్తికి తక్కువ లేకుండా విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుందన్న మాట.

### ఎక్కువ పెట్టుబడులు

పాస్టీ తీసుకున్న చర్యల ఫలితంగా వ్యవసాయ రంగానికి పెట్టుపెట్టుబడులు బాగా పెరిగాయి. 1965 మార్చిలో జరిగిన పార్టీ కేంద్ర సంఘ ప్లీనరీ సమావేశానంతరం గడచిన ఒకటిన్నర సంవత్సరాలలోనూ వ్యవసాయరంగానికి 15 ఆశ్విక శక్తిగల ట్రాక్టర్లు 8 లక్షలు. ఇతరవ్యవసాయికయంత్రాలు 19 000 సప్లయి చేయబడ్డాయి రసాయనిక ఎరువులు కూడ ఎక్కువగా సప్లయి చేయబడ్డాయి సమిష్టి క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకూ నేడు దాదాపు 2 లక్షల ఎలక్ట్రిక్ మోటార్లున్నాయి. ఈ సంవత్సరం మరో లక్ష మోటారు అదనంగా సప్లయి చేయబడతాయి ఈ పంచవర్ష ప్రణాళికాకాలానికి వ్యవసాయ క్షేత్రాలకు మొత్తం 8లక్షల ఎలెక్ట్రిక్ మోటార్లు వుంటాయి.

వీటన్నిటి ఫలితంగా వ్యవసాయ రంగంలో శ్రామిక ఉత్పాదకశక్తి పెరుగుతుంది. ఈ పెరుగుదల పారిశ్రామిక రంగంలో 5 9 నుండి 6 2 శాతం వుంటే వ్యవసాయ రంగంలో 7 నుండి 7 7 శాతం వరకూ వుంటుంది. వ్యవసాయ రంగంలో పనిచేసేవారి ఆదాయాలు పెరగడానికిది ప్రాతిపదిక అవుతుంది.

### ఎక్కువ వేతనాలు

ఈ నూతన పంచవర్ష ప్రణాళిక కాలంలో ఇతర రంగాలలో పనిచేసే వారి వేతనాలు 20 శాతం పెరిగితే, సమిష్టి వ్యవసాయ క్షేత్ర రైతుల ఆదా